కర్నూలు | నంద్యాల వార్త

18 అక్టోబరు, 2022 మంగళవారం పేజీలు 4

ఆదోని సబ్ కలెక్టర్‌గా అభిషేక్‌కుమార్ బాధ్యతల స్వీకరణ..

ఆదోనిటౌన్, అక్టోబర్17, ప్రభాతవార్త ; ఆదోని ఆర్డీఓ స్థానంలో సబ్‌కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారి అభిషేక్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఆయనను ఆర్డీఓ రామక్రిష్ణారెడ్డి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, సంబంధిత రెవెన్యూ అధికారులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సన్మానించారు. ఆర్డీఓ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని రెవెన్యూకు సంబంధించిన అధికారులను పరిచయం చేయించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. తాను 2020 ఏఐఎస్ బ్యాచ్‌కు చెందిన వాడినని చెప్పారు. తన సొంత గ్రామం హర్యానా రాష్ట్రంలోని నార్‌నోల్ అని చెప్పారు. నవరత్నాలు, స్పందన తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు. ఇంతకముందు చిత్తూరులో తాను ట్రైనీగా పని చేయడం జరిగిందన్నారు. అంతకముందు ఆళ్లగడ్డలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, కర్నూలులో కలెక్టర్ కోటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ రాంసుందర్‌రెడ్డిలను కలవడం జరిగిందన్నారు. ఆదోనిని అభివృద్ధిబాటలో నడిపించాలనిసీఎం తనకు సూచించినట్లు ఆయన చెప్పారు.

- రైతు భరోసాకు 50.92 లక్షల రైతులకు.. రూ.2,096.04 కోట్ల జమ
- గత పాలనకు ఈనాటి పాలనకు పోల్చి చూడండి
- కరువు చంద్రబాబు కవలలు - మా పాలనలో కరువేలేదు
- ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

రైతు కష్టం తెలిసిన మీ బిడ్డగా ఈ మూడు సంవత్సరాల్లో ప్రతి అడుగు రైతన్నలకు తోడుగా వారిని అదుకునే దిశగా ఈప్రభుత్వం అడుగులు వేయడం జరిగిందని గతంలో ఏ ప్రభుత్వాలు ఈవిధంగా అలోచన చేయలేదని చరిత్రను మార్చేవిధంగా విప్లవాత్మక మార్పులు గ్రామస్థాయిలోనే తెచ్చి గొప్ప పథకాకు ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అందుకే రైతు సంక్షేమం కోసం 4వ ఏడాది వైయస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం కింద రెండవ విడత పెట్టుబడి సాయం రైతులకు అందజేయడం రైతులకు ఈప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం నంద్యాల జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ నియోజకవర్గ కేంద్రమైన ఆళ్లగడ్డలో భారీ బహిరంగ సభను ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ కళాశాల యందు ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి అధ్యక్షతన ఈసభ కార్యక్రమం నిర్వహించారు.

• వివరాలు 2లో

రైతు బాగుంటేనే. రాష్ట్రం బాగుంటుంది.!

నంద్యాల, ప్రభాతవార్త ః

గురుకులంలో విద్యార్థులకు.. అందని పౌష్టికాహారం

: కుళ్ళిన కూరగాయలతో వంటలు-విద్యార్థులకు నీళ్ళ చారు,మజ్జిగ
: డిసిఓ ఆగ్రహం వ్యక్తం చేసిన తీరు మార్చుకోని వార్డెన్

జూపాడుబంగ్లా , అక్టోబర్ 17 ప్రభాతవార్త గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందని ద్రాక్షలానే మిగులుతుంది. పౌష్టికాహారం అందించేందుకు నెలవారిగా ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తున్నా ఆ ఫలాలు విద్యార్థులకు దక్కడం లేదు. నాసిరక భోజనం తిని విద్యార్థులు ఆస్పత్రుల పాలవు తున్నా అధికారుల్లో చలనం కనిపించడం లేదు. ఇందుకు నిదర్శనంగా జూపాడుబంగ్లాలోని అంబేద్కర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలగా చెప్ప వచ్చు. గురుకుల పాఠశాలలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సూమారు 603 విద్యార్థులు ఉన్నారు. వీరికి మెరుగైన విద్యను అందిచడంతో పాటు పోషక విలువ లతో కూడిన ఆహారాన్ని అందిచాల్సి వుంది. ఇందుకు తగ్గట్టుగానే ప్రభుత్వం మెనూ నిర్ధేశించి విద్యాలయాలకు జారీ చేసినా..అయితే మెనూ స్థానిక గుకులంలో మాత్రం అమలు కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.. బియ్యం సరిగా శుభ్రం చేయకుండా అలాగే వండడంతో అన్నం ముక్క వాసన రావడం, కుళ్ళిపోయిన కూరగాయాలతో కూరలు వండి పెడుతున్నారు. దీంతోపాటుగా నీళ్ళ పప్పు, నీళ్ళ మజ్జిగా పెట్టడం జరుగుతుంది. ఎండిన క్యారెట్, కుళ్ళిన పోయిన ఉల్లి గడ్డలు, క్యాబేజ్, టమోట పండ్లు విలేకర్ల కంట పడ్డాయి. వీటిని వారు తమ సెల్‌ఫోన్లో ఫోటోలు తీశారు. సోమవారం మద్యాహ్నం మెనూ అమలుకు సంబందించి..అన్నంతో పాటు ఆలు కర్రీ, పాలకూర పప్పు,పెరుగు అందించాల్సి ఉంది. ఆ మెనూ ప్రకారం భోజనం అందిచకుండా ముక్క వాసన వస్తున్న అన్నం, నీళ్ళ పప్పు , నీళ్ళ మజ్జిగ మాత్రమే అందించారని విద్యార్థులు తెలిపారు. గతంలో ఇలాంటి భోజనం తిని 20 విద్యార్థులు అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. అయినా వార్డెన్ తీరులో మార్పు రావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఈ విషయం గత మూడు రోజుల క్రితం డిసిఓ వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారని అయినప్పటికి ఆతనిలో మార్పు రాలేదని ప్రిన్సిపల్ రాజు తెలిపారు. వార్డెన్ నిర్లక్ష్యంపై మరోమారు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గురుకులంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పేదలందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే సాయి

ఆదోనిలీగల్, అక్టోబర్17, ప్రభాతవార్త ; పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతు న్నాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ఇంటి వద్దకే వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధి పందుతున్నారన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా సోమవారం 1వ వార్డు వాల్మీకినగర్, మదీనా కాలనీలో కార్యక్రమాన్ని చేపట్టారు. 266 గడపలను ఎమ్మెల్యే సందర్శించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వార్డు, సచివాలయాల్లో పనిచేసు ఉద్యోగులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. వార్డుల్లో తాగు నీటి సరఫరా, మురుగు కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, హై ఓల్టేజీ సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకొస్తే త్వరలోనే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. అవినీతిరహిత రాష్ట్రంగా మార్చేందుకు గానూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేవారికి వారి ఖాతాల్లోనే నేరుగా నగదును జమ చేయడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వం నూతన పద్ధతులతో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నేటికీ వందశాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వర్షాలు కురవక రైతులు కరువు కాటకాలతో ఇబ్బందులు పడేవార న్నారు. అయితే నేడు వర్షాలు సంవృద్ధిగా కురుస్తున్నాయని, పంటలు బాగా పండు తున్నాయని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. పేదల కోసం ప్రత్యేకంగా జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి స్థలాలు, ఇళ్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డా.మధుసూదన్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోలకల్ రేణుక, లింగాయతీ కార్పొరేషన్ డైరెక్టర్ మంజుల, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, పట్టణాధ్యక్షుడు దేవా, కౌన్సిలర్ సురేష్, మాజీ జెడ్పీటీసీ రాంభీంనాయుడు, నాయ కులు, కార్యకర్తలు బాబు, రామ లింగేశ్వర యాదవ్, రామక్రిష్ణ, మల్లి, నాగ రాజు, రహమాన్, తిక్కన్న, మహేంద్ర, లక్ష్మి నారా యణ, మహిళా విభాగం నాయకురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం ; మాజీ ఎమ్మెల్యే

పాణ్యం, అక్టోబర్17, ప్రభాతవార్త ; ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు సోమవారం మండలంలోని కొనిదేడు గ్రామంలో 'బాదుడే బాదుడు' కార్యక్రమాన్ని పాణ్యం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి గౌరుచరితారెడ్డి నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిలు, కార్యకర్తలు ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని వైసీపీ పాలనీలో పెరిగిన పన్నుల భారం, నిత్యావసర సరుకుల ధరల గురించి ప్రజలకు వివరించారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంట్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు పెంచడం వల్ల అనేక మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి కుడి చేత్తో రూ.10 ఇచ్చి ఎడమ చేత్తో రూ.100 లాగేసుకుంటున్నాడన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలపై ఏవిధంగా కక్ష్య కట్టి ప్రజల నుంచి రకరకాల పన్నుల రూపంలో దోపిడీ చేస్తున్నారో సవివరంగా వివరించారు. గత ఎన్నికల ముందు ఒక అవకాశం ఇవ్వండి అని

ప్రజలను ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులను, ఉద్యోగస్థులను, విద్యార్థులను రైతులను అన్నివర్గాలు, కులాల వారిని ఇబ్బంది పెడుతూ పరిపాలన సాగిస్తున్నారన్నారు. మాట తప్పం మడమ తిప్పను అని ఎన్నికల ముందు జగన్ మోహన్‌రెడ్డి ముస్లీ మైనార్టీ ఆడపిల్లలకు దుల్హన్ పథకం కింద టీడీపీ ప్రభుత్వం ఇచ్చే రూ.50 వేలను లక్ష రూపాయలు ఇస్తానని వాగ్దానం చేసి పూర్తిగా ఆ పథకం ఎత్తివేశార న్నారు. ఉపాధ్యాయులకు ఒక్క వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని వాగ్దానం చేసి మాట తప్పారని, మడమ సైతం తిప్పారని ఎద్దేవా చేశారు. ఇక్కడ వైసీపీ నాయకులు ఎక్కడ ఈ ప్రాంతంలో భూమి కనబడినావెంటనే బోర్డు పెట్టేస్తున్నారని, కబ్జాదారులుగా మారి ప్రజలు భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని, ప్రజల మద్దతు తెలుపుతున్నా రన్నారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు జయరామిరెడ్డి, గ్రామ నాయకులు రామ్ పులాలఎడ్డి, భరత్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, తిరుపాల్, మండల నాయకులు రమణమూర్తి, గోవింద్‌రెడ్డి, సునీల్ రెడ్డి, లాయర్ బాబు, బీటెక్ పుల్లారెడ్డి, శివశంకర్‌రెడ్డి, అమరసింహా రెడ్డి, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, రంగరమేష , గోరుకల్లు సురేష్, వెంకటేష్, చంద్రరెడ్డి, కుమార్‌రెడ్డి, సుధాకర్, ఖాదర్, జిల్లా కార్యదర్శి, మధు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, వడుగండ్లమోహన్, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

నాసిరకం కల్వర్టు.. కొట్టుకుపోయిన కల్వర్టు..!

- తెగిన కొట్టాల వంక..జలమయమైన పొలాలు..
- జంపాపురం, సాతనూరుకు రాకపోకలు బంద్..

జంపాపురం(కోసిగి), అక్టోబరు 17, ప్రభాతవార్త : ఎడతెరపి లేకుండా కురిసిన వానకు వంకలు పొంగి కట్టలు తెగిపోయాయి.. నాసి రకంతో నిర్మించిన కల ్వర్టులు సైతం కొట్టుకుని పోయాయి.. ఇందులోభాగంగానే జంపాపురం, సాతనూరు కొట్టాల మద్య ఉన్న వంక కల్వర్ట్ కొట్టుకుని పోయింది. అంతేకాక కొట్టాల వంక తెగిపోవడంతో పొలాలన్ని జలమయమయ్యాయి..దీంతో అటు సాతనూరుకు, ఇటు జంపాపురం గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జంపాపురం, సాతనూరు కొట్టాలకు రెండు కిలోమీటర్లు రోడ్డును వేసి మధ్యలో ఉన్న వంకకు పెద్ద కల్వర్టును నిర్మించారు. ఈ నిర్మాణం నాసి రకంగా ఉండడంతో గతంలో ఒకసారి ఈ పెద్ద కల్వర్టు తెగిపోయింది. స్పందించిన అదికారులు వెంటనే ఇదే ప్రాంతంలో మరో కట్టడం నిర్మించారు. ఈ కల్వర్టు కూడా నాసి రకంగా పనులు చేయడంతో అది కాస్తా వర్షాలకు తెగిపోయింది. ఇలా పలుమార్లు కల్వర్టు కొట్టుకుని పోవడం జరుగుతోంది.. నాసి రకమైన పనులు చేస్తుండడంతోనే ఇలా జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇది తెగిపోవడంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలు స్థంభించాయి..అధికారుల వెంటనే స్పందించి నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని కోరుతున్నారు.

రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుంది

. (మొదటి పేజీ తరువాయి)

ఈసందర ర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అన్నదాతకు అన్ని విధాలుగా అండగా నిలుస్తు ప్రతివిషయంలో వారిని చేయి పట్టుకొని నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని పలువురు కీర్తించారు. రైతు భరోసా పథకం, పిఎం కిసాన్ పథకం వల్ల అన్నదాతలకు పెట్టుబడి సమయాల్లో రైతులు ఇబ్బందిపడకూడదని ఏవరిమీద అధారపడకూడదని, అప్పులపాలు కాకూడదని ఈపథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. దేశంలోని రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచంలోనే ఈపథకానికి విశేష ప్రాధాన్యత లభిచిందన్నారు. విత్తునుంచి కోతకోసేదాక పెట్టుబడితోపాటు దిగుబడికి గిట్టుబాటు ధరను కల్పించిన ఏకైక ప్రభుత్వం వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వమని పేర్కొన్నారు. గతంలో రైతులు ఎరువుల కోసం పట్టణాలకు వెళ్లి రోజుల తరబడి ఎదురుచూసేవారని ఈప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్‌బికె కేంద్రాల ద్వారా పల్లెలోనే రైతులకు అయా గ్రామాల్లో ఎరువులు అందుబాటులో ఉండడం ఈప్రభుత్వం రైతులకు కల్పించిన గొప్ప సదవకాశమని, అంతేకాకుండా రైతులకు ల్యాబ్‌లను కూడ ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వంలో కరువు మండలాలను ప్రతిసంవత్సరం ప్రకటించేవారని వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే నేటి వరకు ఎలాంటి కరువు మండలాలు లేకుండా ఉన్న ప్రభుత్వం వైసీపీదే అన్నారు. గత ప్రభుత్వం దోచుకో దాచుకో పంచుకో అనే సిద్దాంతంతో కోట్లాది రూపాయకులు దృష్ట చతుష్టయం పంచుకున్నారన్నారు. వారు తమవ్యక్తి అధికారంలో లేకపోతే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టివి-5, దత్తపు త్రుడు కలిసి ఆ వ్యక్తిని అధికారంలోకి తేచ్చేందుకు నానాతంటాలు పడుతున్నారని ప్రజలు గమనించాలని నిర్ధేశకులు మీరేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈప్రభుత్వం బటన్‌నొక్కడం నేరుగా లబ్దిదారుడికి బ్యాంకు ఖాతాలో ఎలాంటి అవినీతికి అస్కారం లేకుండా నేరుగా సొమ్ముపడడం ఈప్రభుత్వం రైతులకు ఇస్తున్న ప్రాధాన్యత అన్నారు. జిల్లా ఇన్‌చార్జీ మంత్రి, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, రా ష్ట్రమార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ఎమ్మెల్సీలు చల్లా భగీరథరెడ్డి, ఇసాక్‌బాషా, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల, శ్రీశైలం, బనగానపల్లె, నందికోట్కూరు, పాణ్యం ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, శిల్పా చ క్రపాణిరెడ్డి, కాటసాని రామిరెడ్డి, తోగూరు అర్థర్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎంపి బుట్టారేణుఖ, ఆళ్లగడ్డ మున్సిపల్ చైర్మన్ రామలింగారెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం, వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, వ్యవసాయశాఖ కమిషనర్ హరికిరణ్, జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర నారపురెడ్డి మౌర్య, ఎపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ డా.ఎంవిఎస్ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండ్లు కాసిన చెట్టుకే.. రాళ్ళదెబ్బలు

నంద్యాల విద్య, అక్టోబర్ 16, ప్రభాతవార్తః రైతులేనిదే రాజ్యం లేదని, అన్నపూర్ణవంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశలో పయనిస్తుందని, ప్రతిఒక్కరు తిండి తింటున్నామంటే అందుకు కారణం రైతే అని రైతుబాగుంటేనే మనమంతా బాగుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆళ్లగడ్డ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చలోక్తులు విసిరారు. చంద్రబాబునాయుడు కరువు ఈరెండు కవల పిల్లలే అన్నట్లుగా ఆయన పరిపాలన సాగిందన్నారు. 2014లో 238 కరువు మండలాలు, 2015లో 359, 2016లో 301, 2017లో 121, 2018 ఖరీఫ్‌లో 347, రబీ సీజన్‌లో 257 కరువు మండలాలుగా ఉండేవన్నారు. ఈమూడు సంవత్సరాల కాలంలో ఒక్క కరువు మండలం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంచివర్షాలు పడుతున్నాయని సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. ఈ అక్టోబరు 17 నాటికి చూసుకుంటే సాధారన వర్షపాతం 668 మి.మి ఉండాల్సి ఉండగా ఈ సీజన్‌లో ఇప్పటికే 695 మి.మి. వర్షపాతం నమోదుచేసుకొని రాష్ట్రమంతా పచ్చని పైర్లతో కలకలలాడుతుందని ప్రజల హార్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈమూడున్నర సంవత్సర కాలంలో ప్రతిరిజర్వాయర్‌లో నీరు పుస్కలంగా నిండి ఉన్నాయన్నారు. అనంతపురం, సత్యసాయి వంటి కరువు జిల్లాల్లో కూడ భూగర్భజలాలు రికార్డుస్థాయిలో పెరిగాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు అతితక్కువగా వ్యవసాయ రుణాలు ఇచ్చారని మనందరి ప్రభుత్వం ఈమూడున్నర సంవత్సరాల కాలంలో వ్యవసాయ రుణాలు ఏకంగా రూ.5,48,518 కోట్లు పంపిణి చేశామన్నారు. ప్రకృతి వైఫరిత్యాల వల్ల పంటనష్టం జరిగితే ఇన్‌పుట్ సబ్సిడి ఈక్రాఫ్ డేటాతో రైతులకు అందిస్తున్నామన్నారు. ఆర్‌బికెలలో విత్తనం నుంచి అమ్మకం వరకు ప్రతిగ్రామంలో రైతుసంక్షేమం కోసం ఈప్రభుత్వం రాష్ట్రమంతటా 10,778 ఆర్‌బికేలు ప్రారంభించిందన్నారు. రైతులకోసం విప్లవాత్మకమైన మార్పులు చేస్తు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు మద్దతు ధర ఇచ్చి పంటలను అదుకుంటున్నామన్నారు. ప్రాంతాల మధ్యచిచ్చుపెట్టె పార్టీలు మీడియా సామ్రాజ్యాలు కూలిపోవాలంటూ దేవుడిదయతో మంచి నిలబడాలని ప్రజలందరికి అన్ని ప్రాంతాలకు మంచిజరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపి పోచా బ్రహ్మనందరెడ్డి, రా ష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ఎమ్మెల్సీలు గంగుల ప్రభాకర్‌రెడ్డి, చల్లా భగీరథరెడ్డి, ఇసాక్ బాష, ఎమ్మెల్యేలు గంగుల బిజేంద్రారెడ్డి, శిల్పాచ క్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డి, తోగూరు అర్థర్, వైసీపీ కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడు, సీనియర్ వైసీపీ నాయకులు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రముఖ వైసీపీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి నారపురెడ్డి మౌర్య, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపి బుట్టా రేణుఖ, మున్సిపల్ చైర్మన్ రామలింగారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

దేశంలో పలు మార్పులు రాబోతున్నాయి-చింతామోహన్

కల్లూరు, అక్టోబర్17, ప్రభాతవార్త: కర్నూలు నగరంలో సోమవారం జరిగిన ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవడం కోసం మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎనిమిదేళ్ల పాలనలో పేద ప్రజలు ఆకలితో చనిపోతున్నారని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు.రాహుల్ గాంధీ కర్నూలు జిల్లాకు వస్తుంటే హడావిడిగా సీఎం జగన్ కర్నూలు జిల్లాలో పర్యటన చేస్తున్నారని ఆయన విమర్శించారు.మూడు రాజధానులు కాదు ఒక్కొక్క జిల్లాను ఒక రాజధానిగా చేసుకోండి అంటూ ఎద్దేవా చేశారు.రైతుల మోటర్లకు స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారన్నారు.పేదవాడి ఆకలి తీర్చలేని మోహన్ భగవత్ హిందుత్వం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.దేశంలో పెనుమార్పులు రాబోతున్నయన్నారు.రాష్ట్రంలో ప్రజల నాడి మారిందని జగన్‌కు ఈసారి సీట్లు రావన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చింతామోహన్ ధీమా వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో చక్రం తిప్పే అధికారం తమ పార్టీకే దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అధికారంలోకి రాగానే టమోట రైతులను ఆదుకుంటామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కౌతాళం, అక్టోబర్17, ప్రభాతవార్త ; కౌతాళం మండలంలో భారీ వర్షాలతో పత్తి, మిరప, వరి పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రకృతి వైఫరీత్యాల వల్ల వర్షాలు అధికమై పంటలు దెబ్బతిన్నాయన్నారు. రైతులు చేపట్టిన పెట్టుబబడులన్నీ నష్టపోయారని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు ఈ వర్షాలవల్ల భారీ నష్టం మిగిల్చిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పత్తి, మిరప, వరి పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయన్నారు. రైతుల పెట్టుబడులన్నీ మట్టి పాలయ్యాయన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల పొలాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు విజయ్‌కుమార్, బసవరాజ్, భీమేష్, ఖాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కండి

పత్తికొండ, అక్టోబర్17, ప్రభాతవార్త: రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధంకావాలని కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రతినిధి శ్రీరంగడు, ఎంపిపి నారాయణదాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19న పట్టభద్రుల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రనాథ్‌రెడ్డి పత్తికొండ పట్టణంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రనాథ్‌రెడ్డి హాజరవుతున్నారని స్థానిక ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కూడా హాజరవుతున్నారన్నారు.ఈ సమావేశానికి అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు,పట్టభద్రులు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు హాజరుకావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కారం నాగరాజు,సర్పంచ్ ఆంజనేయ,శ్రీరాములు,కేశవరెడ్డి,ఎంపిటిసి నెట్టేకల్,అనిఫ్,భాస్కర్ నాయక్,గూటాల మహమ్మద్,జయచంద్రారెడ్డి,రహిమాన్,సోమశేఖర్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయం పై దృష్టిసారించాలి

బనగానపల్లె, అక్టోబర్17, ప్రభాతవార్త: రైతులు సహజసిద్ధంగా పంటలు పండించేందుకు ప్రకృతి వ్యవసాయం పై దృష్టిసారించాలని మండలంలోని యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ మరియు ఆర్గనైజింగ్ అధికారిణి ధనలక్ష్మి తెలిపారు.సోమవారం శాస్త్రవేత్త ధనలక్ష్మి అధ్యక్షతన పీఎం కిసాన్ సమ్మేళన్ వెబ్ క్యాస్టింగ్(దృశ్యమాధ్యమం ద్వారా)నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ధనలక్ష్మి మాట్లాడుతూ సోమవారం ప్రధాన మంత్రి పీఎం కిసాన్ పథకంలో భాగంగా రూ.2వేలను రైతుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు.అదే విధంగా అన్ని రకాల కంపెనీలకు చెందిన ఎరువులను ఒకే గొడుగు కిందకు తెస్తూ భారత్ బ్రాండ్‌తో,భారత్ యూరియా,భారత్ డీఏపీగా అందించడానికి కేంద్ర ప్రభుత్వ శ్రీకారం చుట్టిందని తెలియజేశారు.దీని వల్ల ఎరువుల ధరలు తగ్గే అవకాశం ఉందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సహజ వ్యవసాయానికి(నేచురల్ ఫార్మింగ్)కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కనీసం ఐదు ఎకరాలు ఉన్న రైతు ఒక ఎకరమైనా సహజసిద్ధంగా పంటలు పండించి నేలతోపాటు మనుషుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.అలాగే కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ప్రకృతి వ్యవసాయం పై రైతులతో చర్చ కార్యక్రమం ఏర్పాటుచేసి వారికి తగు సలహాలు,సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కుమార్,కేవీకే శాస్త్రవేత్తలు రమణయ్య,సుధాకర్,బాలరాజు, కృష్ణమూర్తి,ఆదినారాయణ, రవిగౌడ్,లక్ష్మిప్రియ మరియు రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్ క్రాంతిపథకంలో పనిచేస్తున్న వీవోల సమస్యలను పరిష్కరించాలి

పత్తికొండ, అక్టోబర్17, ప్రభాతవార్త: వైఎస్సార్ క్రాంతిపథకంలో పనిచేస్తున్న వీవోల సమస్యలను పరిష్కరించాలని పత్తికొండ మండల మహిళా సమాఖ్య కార్యాలయం దగ్గర ధర్నా చేపట్టారు.వీవోల సంఘం మండల అధ్యక్షులు బ్రహ్మయ్య మాట్లాడుతూ వీవోలు గత మూడు సంవత్సరాల కాలపరిమితి రద్దు,ఉద్యోగ భద్రత,పెండింగ్ వేతనాలు చెల్లించాలని,న్యాయమైన కోర్కెలు తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత మూడు సంత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలన్నారు.వీవోలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత మూడు సంవత్సరాల నుండి పనిచేస్తున్నా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.తక్షణమే వీవోల సమస్యలను పరిష్కరించాలని మహిళా సమాఖ్య ఏపీఎం మధుకు వినతిపత్రం అందజేశారు.గ్రామస్థాయిలో పొదుపు సంఘాల మహిళ అభివృద్ధికి వీవోలు కీలకమైన పాత్ర పోషిస్తున్నా ప్రభుత్వం,అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.వీరి సమస్యల పరిష్కరించేంతవరకు ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు,పురుషోత్తం,గోపాల్,వెంకటేష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్వార్థము కోసం కాదు పదిమందికి మంచి చేసేవాడే నాయకుడు

కోవెలకుంట్ల, అక్టోబరు 17, ప్రభాతవార్త : నాయకుడుగా ఎదగాలన్న వారు తన స్వార్థము కోసం కాకుండా పది మందికి మంచి చేసేవాడే నిజమైన లీడరని చైల్డుఫండ్ కోఆర్డినేటరు ఖాదరుభాష అన్నారు. సోమవారము స్థానిక చైల్డుఫండ్ కార్యాలయంలో దత్తత గ్రామాలైన ముదిగేడు, కమలపురి. సంజామల, అమడాల, కొత్తపేట, వెలగటూరు. బిజినవేముల, పెద్దకొపెర్ల, చిన్నకొపెన్ల గ్రామాల్లో ఉన్న యువతకు నాయకత్వ లక్షణాలపై అవగామణ కల్పించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ నాయకుడుగా ఎదగాలన్న వ్యక్తులు తన సొంతానికి కాకుండా పది మంది కోసం పాటుపడాలని చెప్పారు.అలాంటి వారే జీవితములో నాయకుడుగా ఎదుగుతాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేష్, చెన్నయ్య, వుశేని తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల కందిబేడలలో పురుగులు

పత్తికొండ, అక్టోబర్17, ప్రభాతవార్త: పత్తికొండ మండలం దేవనబండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో కందిబేడలలో పురుగులు,ముక్కిపోయిన వాసన వస్తున్నాయి.సప్లయ్‌చేసే ఏజెన్సీ పురుగులు బట్టిన కందిబేడలు సప్లయ్ చేయడంతో చిన్నపిల్లలకు,గర్భిణీలకు,బాలింతలకు మధ్యాహ్న భోజనంలో అవి తినడం వల్ల అనారోగ్యాలకు దారితీస్తుందన్నారు.చిన్నారులు,గర్భిణీలు,బాలింతలు జీవితాలతో చెలగాటమడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటివి సప్లయ్ చేయడం వల్ల అనారోగ్యాలకు దారితీస్తుందన్నారు.తక్షణమే సప్లయ్‌చేసే ఏజెన్సీల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.భావితరాల పౌరులుగా తయారుచేసే చిన్నారులను అనారోగ్యాలకు గురిచేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.వీటిపై పర్యవేక్షణలోపం వల్లనే ఇలాంటివి జరుగుతున్నాయని ఇలాంటి ఏజెన్సీల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

'ఆలయం పక్కన మసీదు నిర్మాణం తగదు- బిజెపి'

కొలిమిగుండ్ల, అక్టోబరు 17, ప్రభాతవార్త : మండలంలోని తిమ్మనాయినిపేట గ్రామంలో ప్రసిద్ధ ఆలయం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం వెర్రిగోందరాజుల స్వామి ఆలయం సమీపంలో ముస్లింలు మసీదు నిర్మాణానికి పూనుకోవడం ఎంత మాత్రం తగదని మండల బిజెపి నాయకులు కోనేటి వేణుయాదవ్ పెర్కొన్నారు. ఈమేరకు సోమవారం ఆలయ పూజారులు దాసరి రామాంజనేయులు, రామక్రిష్ణ, గోపాల్ తదితరులతో కలిసి తహశీల్దార్ ఆల్‌ఫ్రెడ్‌కు వినతిపత్రం సమర్పి ంచారు. ఆలయం పక్కన మసీదు నిర్మాణానికి ఎటువంటి అనుమతులు ఇవ్వరాదని తహశీల్దార్‌కు విన్నవించారు. ముస్లిం సోదరులు మసీదు నిర్మించుకోవాలంటే మరోచోట నిర్మించుకోవచ్చని అన్నారు. కాదని వ్యవహరిస్తే బిజెపి చట్టపరంగా చర్యలు చేపడుతుందని పెర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధే వైకాపా ప్రభుత్వ ధ్యేయం

- తిమ్మాపురంలో రూ.28.50లక్షల రుపాయలతో ఇంటింటికి కొళాయి,త్రాగునీటి ట్యాంక్...
- నర్సాపురంలో రూ.12లక్షల రుపాయలతో ఇంటింటికి కొళాయిలు ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి, అక్టోబర్17, ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధే వైకాపా ప్రభుత్వ ధే యయమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని నర్సాపురం గ్రామపంచాయతీలోని నర్సాపురం,తిమ్మాపురం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆయా గ్రామాల్లోని గడపగడపకు ఆమె గ్రామసర్పంచ్,జడ్పీటిసి, వైకాపా నాయకులతో తిరుగుతూ ప్రభుత్వం నుంచి ప్రతి ఇంటికి వస్తున్న పథకాలు ఏంటో లబ్దిదారుల ముందు ఎమ్మెల్యే శ్రీదేవి చదివివినిపించారు.సచివాలయం,వాలంటరీ వ్యవసతో మీ ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు వచ్చి చేరుతున్నాయన్నారు.తెదేపా వారి మాయ మాటలు నమ్మవద్దని ఆమె ప్రజలను కోరారు.జగనన్న సారధ్యంలో మన కష్టాలన్నీ తీరుతున్నాయన్నారు.కరోనా కష్టకాలన్నీ సైతం లెక్కచేయకుండా ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా మనకు అన్ని అందిస్తుందన్నారు.తిమ్మాపురం గ్రామంలో రూ.28.50లక్షల రుపాయలతో ఇంటింటికి కొళాయిలు,త్రాగునీటి ట్యాంక్‌ను,నర్సాపురంలో రూ.12లక్షల రుపాయలతో ఇంటింటికి కొళాయిలను ఎమ్మెల్యే శ్రీదేవి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఈఓఆర్డీ నరసింహులు, సర్పంచ్ ఎస్.ఈరమ్మ,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైకాపా నాయకులు పాండురంగారెడ్డి,మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,నర్సింగ్ క్రిష్ణారెడ్డి,ఎస్.క్రిష్ణారెడ్డి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,రాధాక్రిష్ణారెడ్డి, శ్రీరాంరెడ్డి,సచివాలయం ఉద్యోగులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

'చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ'

కొలిమిగుండ్ల, అక్టోబరు 17, ప్రభాతవార్త : మండలంలోని మీర్జాపురం గ్రామంలో చెత్త సంపద కేంద్రం షెడ్‌ను ఎంపిడిఓ సుబ్బరాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగనన్న స్వచ్ఛ సంకల్ప యాప్ నందు పూర్తి వివరాలు అప్‌లోడ్ చేయాలని సిబ్బందిని ఎంపిడిఓ సుబ్బరాజు ఆదేశంఇచారు. అనంతరం గ్రామంలో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి తాగునీరు ఏర్పాటు చేస్తామన్నారు. ఈసందర్భంగా నిర్మాణంలో వున్న ఓవర్‌హెడ్ ట్యాంకును ఎంపిడిఓ పరిశీలించారు. కార్యక్రమంలో అర్‌డబ్లూయు ఏఇ సుబ్రమణ్యం, ఇఓఆర్‌డీ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

19వ తేది నుండి ఎస్‌జీఎఫ్ కర్నూలు మండలస్థాయి పోటీలు

కర్నూలురూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త: ఎస్‌జీఎఫ్ కర్నూలు మండలస్థాయి పోటీలు నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఈనెల 19వ తేది ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయని పోటీల ఇన్‌చార్జ్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ మేరకు ఎస్‌జీఎఫ్ మండలస్థాయి సమావేశం సోమవారం కర్నూలు గర్నమెంట్ టౌన్ మోడల్ హైస్కూల్‌లో నిర్వహించడం జరిగింది.ఇందులో పాల్గొన్న వ్యాయామ విద్యా ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అందరు ఏకగ్రీవంగా మండలస్థాయి ఎంపిక తేదిలను నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎం.విజయ్‌కుమార్,వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.19వ తేది బుధవారం కబడ్డీ,ఖోఖో,షటిల్ బ్యాడ్మింటన్,బాల్ బ్యాడ్మింటన్,వాలీబాల్ క్రీడాంశాలలో అండర్-14,అండర్-17 విభాగాలలో బాలబాలికలకు ఔట్‌డోర్ స్టేడియంలో క్రీడలు నిర్వహించడానికి తీర్మానించారు.అలాగే గురువారం 20వ తేది యోగా,అథ్లెటిక్స్,త్రోబాల్,టెన్నికాయిడ్ క్రీడాంశాలలో అండర్-14 మరియు అండర్-17 బాలబాలికలకు నిర్వహించాలని నిర్ణయించారు.

ప్రతిభా క్రీడల సామార్థ్య పోటీలకు ఎంపిక

పిడి ఖలీల్ అహ్మద్..

కోసిగి, అక్టోబరు 17, ప్రభాతవార్త : గ్రామీణా ప్రాంతాల్లో ఉంటున్న బాల బాలికల్లో దాగిఉన్న క్రీడా ప్రతిభాను వెలికి తీసేందుకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నేతృత్వంలో ప్రతిభా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ కో-ఆర్డినేటర్ పిడి ఖలీల్ అహ్మద్ సోమవారం విలేకర్లకు తెలిపారు.. మండలంలోని గ్రామీణా ప్రాంతాల్లో ఉంటున్న 14 సంవత్సరాలు, 17 సంవత్సరాలు వయస్సు కలిగిన బాల, బాలికలు తమలోని క్రీడా ప్రతిభాను బయటకు తీసుకొచ్చేందుకు ఇది మంచి అవకాశమన్నారు.. ఈ క్రీడా పోటీలలో తమ ప్రతిభాను కనపరిచిన వారికి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించబడునని, అలాగే అక్కడ తమ ప్రతిభాను అత్యుత్తంగా కనపరిచిన వారికి జిల్లా స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఖలీల్ అహ్మద్ తెలిపారు.. కాగా ఈ పోటీలకు సంబందించి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, బాల్‌బాడ్మింటర్, టెన్నికాయిట్, యోగాతో పాటు అథ్లేటిక్స్ పోటీలు ఉంటాయన్నారు.. ఈ పోటీలకు సంబందించి బాల బాలికలు వారి యొక్క అర్హత పత్రాలను తమ తమ పాఠశాలల నుండి తీసుకురావాల్సి ఉంటుందన్నారు..ఈ ఎంపికలు బాలికలకు అక్టోబరు 19వ తేదిన, బాలురకు అక్టోబరు 20వ తేదిన నిర్వహించబడునని తెలిపారు.. మిగతా వివరాలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కో-ఆర్డినేటర్ ఖలీల్ అహ్మద్ సెల్ నం: 9885889428 అనె చరవాణికి సంప్రదించాలని సూచించారు..

విద్యార్థులకు నాణ్యమైన విద్య

శిక్షణా తరగతులలో మాట్లాడుతున్న ఎంఈవో

మిడుతూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త : విదా ర్యులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశ్యంతో సంబందిత ఉపాధ్యాయులకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నటు ్ల ఎంఈవో మౌలాలి చెప్పారు.. మండల స్థాయిలో సోమవారం మోడల్ పాఠశాలలో 3, 4, 5 తరగతుల విద్యార్థుల కోసం టిఎఆర్ఎల్‌లో భాగంగా తెలుగు, గణిత, సంబందిత పాఠ్యాం శాలలో సామార్థ్యలను పెంచడం వంటివి ఈ శిక్షణా తరగతుల ముఖ్య ఉద్ధేశ్యమని ఎంఈవో అన్నారు.... అ కార్యక్రమంలో ఆర్‌పిలు కస్తూరీ కుమారి, మహ్మద్ షాదిక్, సింధూ, మౌలాబి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

సుభాష్ చంద్ర వర్మ కుటుంబాన్ని ప్రభుత్వ అదుకోవాలి

వెలుగోడు, అక్టోబరు17, ప్రభాతవార్త : తతూర్పు గోదావరి జిల్లా రంగం పేట మండలంలోని దొంతమూరు సచివాలయంలో హార్టీకల్చర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న సుభాష్ చంద్ర వర్మ అత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. అయన కుటుంబానికి ప్రభుత్వ అదుకోవాలని వెలుగోడు సచివాలయ సంఘం అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ , సందీప్, సద్దాంహుసేన్, చేతన్ కుమార్, చక్రధర్‌లు కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి జాబ్‌చార్ట్ ప్రకారం కాకుండ అన్ని పనులు చేయించి ఒత్తిడిలకు గురిచేస్తున్నా రన్నారు. తక్కువ సమయంలో కష్టసాధ్యమైన లక్ష్యాలను ఇచ్చి వారి మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. ఈ ఒత్తిడితోనే సుభాష్ చంద్ర వర్మ అత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ విషయానికి వస్తే పొలం కలిగిన వారు కొందరు పట్టణా లలో, విదేశాలలో స్థిరపడి ఉన్నారని అలాంటి వారి ఈసేవైసీ ఇచ్చిన గడవులో చేయాలంటే ఏలా చేస్తారని ప్రశ్నించారు. అలాగే పంచాయి తీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్ విషయానికి వస్తే రోజు

ఖచ్చితంగా అన్ని సర్వీసులు చేయాలని టార్గెట్ విధించడం ఎంత వర కు సబబుమన్నారు. సచివాలయానికి వచ్చిన వారికి సర్వీసులు అంది ంచకపోతే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలా పలు సమస్యలతో కూడిన సమస్యలను ప్రభుత్వానికి వివరించాలని వినతిఎ త్రానికి సోమవారం తహసీల్దారు మహమ్మద్ రఫీ, డీటీ శ్రీనివాసులు, ఈఓఆర్డీ వెంకటరెడ్డి వేరువేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటశివుడు, రామకృష్ణ, అస్పర్‌అలి, హక్, పాల్గొన్నారు.

పీఎం కిసాన్ సంమృద్ధి కేంద్రాలు ప్రారంభం

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఆదోనిటౌన్, అక్టోబర్17, ప్రభాతవార్త ; ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి కిసాన్ సంమృద్ధి కేంద్రాలను (పీఎంకేఎస్‌కే) ప్రారంభించారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరులో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పైన పేర్కొన్న కేంద్రాల ప్రారంభోత్సవం జరిగింది. వ్యవసాయశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వంలో కలిసి ఈ పీఎంకేఎస్‌కేలు రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు వంటి నాణ్యమైన అగ్రిఇన్‌పుట్‌లను సరసమైన ధరలకు ఒకే పైకప్పు కింద అందించడం పరిష్కారంగా పని చేస్తాయన్నారు. రైతులు ఈ పీఎంకేఎస్‌కేలలో, కోరమాండల్ బృందం మద్దతుతో, సరైన సమయంలో భూసార పరీక్ష, సరైన ఎరువుల దరఖాస్తు, సరైన మోతాదులు సౌకర్యాన్ని పొందుతారు. మంచి నాణ్యమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, మంచి వ్యవసాయ రసాయనాలు, మంచి వ్యవసాయ పద్ధతులను ఎక్కడ కొనుగోలు చేయాలో కోరమాండల్ బృందం రైతులకు సలహాలు ఇస్తుందన్నారు. ఈ పీఎంకేఎస్‌లు రిటైలర్స్ మరియు రైతుల సామర్థ్యం పెంపు మరియు శిక్షణ కార్యక్రమాల కోసం కేవీకేలు మరియు ఏఆర్ఎస్‌ల నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఏడీఏ గిరీష్, కోడుమూరు ఎంఏఓ రవిప్రకాష్‌గౌడ్, ఆదోని ఏఓ పాపిరెడ్డి, ఆదోని ఎంఓఏ రాజకిరణ్, కర్నూలు జెడ్ఎం గోవిందరావు, ఆదోని ఎస్‌వీఎఫ్ అశోకానందరెడ్డి, కోరమాండల్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

డయేరియా పట్ల అప్రమ్తంగా ఉండాలి

సిబెళగల్, అక్టోబర్17, ప్రభాతవార్త: డయేరియా పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలకల్ గ్రామస్తులకు ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు సూచించారు. సోమవారం మండలంలోని పోలకల్ గ్రామాన్ని ఎస్ఈ సందర్శించి వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న కుటుంబాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ముఖ్యంగా పారిశుద్ధ్యంతోపాటు పరిసరాల పరిశు భ్రత అవసరమని చెప్పారు. తద్వారా సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు సాధ్యమవు తుందని ఆయన తెలిపారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ సురక్షితమైన మంచినీటిని ప్రజలకు అందించాలని పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు సూచించారు. ఈ వ్యాధుల

డయేరియా పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఈ నాగేశ్వరరావు

పట్ల ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనెనాయక్, ఎంపిడివో ఏ.సి. రాముడు, ఈవోఆర్డీ సందీప్, పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి తదతరులు ఆయన వెంట ఉన్నారు.

జనసేన అధినేత ఉత్తరాంధ్ర పర్యటనను అడ్డుకోవడం హేయమైన చర్య

మాట్లాడుతున్న జనసేన నాయకులు

బనగానపల్లెరూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉత్తరాం ధ్ర పర్యటనను అడ్డుకోవడం హేయమైన చర్య అని బనగానపల్లె జనసేన పార్టీ నాయకులు భాస్కర్ అన్నారు. సోమవారం బనగానపల్లె పట్టణంలో విలేకరుల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ శనివారం రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో నిర్వహించిన విశాఖ గర్జన సభ విఫలమవ్వడంతో పవన్ కళ్యాణ్ ఆదివారం విశాఖపట్నంలో జనవాణి కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రజల నుండి ప్రజా సమస్యల పై వినతిపత్రాలు స్వీకరిస్తున్నారని తెలిసి వారి అసమర్థ పాలన ఎక్కడ బయటపడుతుందోనని సభ జరగకుండా పవన్ కళ్యాణ్ ఎయిర్‌పోర్ ్టలో దిగినప్పటి నుండి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ జనసేన నాయకుల పై, కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించారని జనవాణి కార్యక్రమం ప్రజల గొంతునని, ఆ ప్రజల గొంతు నొక్కడం ఎంతవరకు సమంజసమని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయా త్రలో వందల వినతులు స్వీకరించారని మిగిలిన పార్టీ నాయకులు ప్రజల నుండి వినతులు స్వీకరించకూడదా అన్నారు. అక్టోబర్ 1 నుండి సెక్షన్ 30అమలులో ఉందని చెబుతున్న పోలీసులు విశాఖలో రాష్ట్ర మ ంత్రులు విశాఖ గర్జన ఎలా నిర్వహించారని వారికి రూల్స్ వర్తించావా అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ దీనిని గమనిస్తున్నారని ఎంతో హుందాగా ఎటువంటి వ్యక్తిగత విమర్శలు చేయకుండా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగ నిర్వహిస్తున్నారని ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారని అలాంటి సభను అడ్డుకోవడం వైసీపీ దుర్మార్గపు పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల నాయకులు పృథ్వీ, అవుకు మండల నాయకులు అజిత్‌రెడ్డి, జనసైనికులు సురేంద్ర, రాఘవ, షేక్షావలి, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలు అవాజ్ కమిటీకే సొంతం

అవాజ్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమె ్మల్సీ ఎన్ఎండి ఫరూక్ దృశ్యం

నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 17, ప్రభాతవార్తః ప్రజా సమస్యల పరిష్కారంలో ఉద్యమాలు చేపట్టి అవాజ్ కమిటీకి ఒక ఉన్నత శిఖరాన్ని చేరే ్చందుకు సభ్యులు కష్టపడి పనిచేస్తున్నారని టిడిపి మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సుబ్రమణ్య కాంప్లెక్స్ ప్రాంగణంలో అవాజ్ కమిటీ ఎస్ ఎ బాబుల్లా అధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపట్టెందుకు పేద బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం నిత్యం పోరాడుతూ అవాజ్ కమిటీ కృషిచేస్తుందని వక్తలు పేరొ ్కన్నారు. ప్రజాసమస్యల పట్ల అవగాహన కలిగి బలహీనవర్గాల పక్షాన పోరాటం ఎంతో ముఖ్యమైన విషయమన్నారు. కార్యక్రమంలో అవాజ్ కమిటీ జిల్లా కన్వీనర్ మస్తాన్‌వలి, కార్యదర్శి షాప్టి గౌరవాధ్ యక్షులు గఫూర్, సిపిఎం రమేష్, నరసింహా, అబులైజ్, సమ్మద్, బిసి సెల్ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందనాయుడు, శ్రీరాములు, సద్దాం, నజీర్, రియాజ్, టిడిపి కౌన్సిలర్ జైనాబి, నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మండలస్థాయి క్రీడాపోటీలు

బండిఆత్మకూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్తః మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ స్కూల్స్ గేమ్ స్ అధ్వర్యంలో అక్టోబరు 19న అండర్-14, అండర్-17 క్రీడాపోటీలను 2022-23 విద్యాసంవత్సరానికి 9 రకాల క్రీడాపోటీలను మండల కేంద్రమైన బండిఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం యందు పోటీలు నిర్వహించి ఎంపిక చేసిన విద్యార్థిని విద్యార్థులను నియోజకవర్గస్థాయి పోటీలకు పాల్గొనేవిధంగా ఎంపిచేయబడునని మండల విద్యాశాఖ అధికారి కరిముల్లా తెలిపారు. మండలంలోని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనేవిధంగా అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు క్రీడా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు.

రైతుల పంటనమోదుకు నేడు చివరి రోజు

పంట నమోదు గురించి రైతులకు వివరిస్తున్న ఏవో

సిబెళగల్, అక్టోబర్17, ప్రభాతవార్త: సిబెళగల్ మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో మండల వ్యవసాయాధికారి జి.మల్లేష్ కుమార్ పర్యటించి రైతులకు పంటనమోదు గురించి వివరించారు. మండలంలో ఇంకా ఎవరైనా రైతులు పంటనమోదు చేయించుకోనివారు ఉంటే మంగళవారం చివరి తేది అని ఆర్‌బీకే, సచివాలయంలో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్లతో నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు.

నేడు పగిడ్యాలలో మండల స్థాయి క్రీడా కారుల ఎంపిక

పగిడ్యాల, అక్టోబరు 17, ప్రభాతవార్త : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిసి) అధ్వర్యంలో పగిడ్యాల మండల స్థాయి క్రీడాపోటీలు -14, అండర్ -17విభాగాల్లో బాల, బాలికలకు పోటీలు నిర్వహించి మండల స్థాయిలో క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందనీ మండల విద్యాధికారి సుభాన్, పగిడ్యాల జెడ్పీపాఠశాల హెచ్ఎం మధుసూధనరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం అండర్ -14 బాలబాలికలకు కబడీ, ఖో-ఖో, త్రోబాల్, వాలీబాల్, బాల్‌బాడ్మింటన్, యోగా, టెన్నికాయిట్, అథ్లెటిక్ విభాగాల్లో పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మంగళవారం అండర్ - 17 బాలబాలికలకు క్రీడా అంశాలలో పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందనీ మండల విద్యాధికారి సుభాన్, జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు తెలిపారు.

బిసిలను మోసగించిన వైకాపా ప్రభుత్వం

రాష్ట్ర బిసి నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

కర్నూలు న్యూసిటి, అక్టోబర్ 17, ప్రభాతవార్తః రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం బిసిలను ఓటుబ్యాంకుగా వాడుకొని మోసం చేసిందని తెలుగుదేశం పార్టీ బిసిసెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె తిరుపాల్‌బాబులు అరోపించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్‌రావు వడ్డె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకొని వారి సంక్షేమానికి దూరం చేసిందన్నారు. అత్యధిక జనాభా కలిగిన బిసిలు నిరంతరం చేతివృత్తులపై అధారపడ్డారు. వారి వృత్తులను పూర్తిగా కాలరాసి వారికి పూర్తిస్థాయిలో తీరని అన్యాయం చేసిన వైకాపా ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. వృత్తులను కోల్పోయిన బిసిలు పొరుగు రాష్ట్రాలకు వలస జీవులుగా పోయి జీవనం గడుపుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిసి కార్పొరేషన్ల్ వేసి కారుబోర్డులకే పరిమితమయ్యేలా చేశారు. కనీస నిధులు లేవు పాలనా కార్యాలయాలు లేకుండా బిసిలను అగౌరవ పరిచిన ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమన్నారు. గత టిడిపి ప్రభుత ్వ హయాంలో బిసి కార్పొరేషన్లకు నిధులిచ్చి అదరణ పథకం కింద పనిముట్లు మంజూరు చేసి అన్నివిధాలుగా అదుకుందన్నారు. కార్యక్రమంలో నంది మదు, సంజీవలక్ష్మీ, రామాంజనేయులు, తార్నాక్, పట్టణ అధ్యక్షులు ఎల్లగౌడు, మహేష్‌గౌడ్, లక్ష్మీనారాయణ, గుంటూరు కృష్ణలు పాల్గొన్నారు.

ఎంబాయిలో 19 నుండి స్కూల్ గేమ్స్ ప్రారంభం

సమీక్ష నిర్వహిస్తున్న ఎంఈవో సోమశేఖర్

బేతంచెర్ల, అక్టోబర్17, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎంబాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈనెల 19న స్కూల్‌గేమ్స్ జరగనున్నట్లు ఎంఈవో సోమశేఖర్ సోమవారం తెలిపారు. మండలస్థాయిలో అండర్-14, 17 క్రీడల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల బాలబాలికలు పేర్లను నమోదు చేయించుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ ఈ క్రీడల్లో పాల్గొనేందకు అర్హులని ఆయన తెలిపారు. అండర్-14లో పాల్గొనే విద్యార్థులు 2009 జనవరి 1 తరువాత, అండర్-17లో పాల్గొనేవారు 2006 జనవరి 1 తరువాత జన్మించినవారై ఉండాలని సూచించారు. వయస్సుతోపాటు కళాశాలలోగాని, పాఠశాలలోగాని విద్యార్థులుగా ఉన్నవారికి మాత్రమే ఈ క్రీడల్లో ప్రవేశం ఉంటుందని పీఈటీ శ్రీనివాసులు తెలిపారు. ఇందులో ప్రతిభచూపిన వారిని తాలుకాస్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ క్రీడల్లో ఖోఖో, కబడ్డీ, చెస్, త్రోబాల్, వాలీబాల్, యోగా తదితర పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఈ క్రీడల నిర్వహణ పై ఎంఈవో సమీక్షా సమావేశం నిర్వహించారు.

వాహనాల తనిఖీ - రూ.82వేలు జరిమానా

బేతంచెర్ల, అక్టోబర్17, ప్రభాతవార్త: పట్టణంలోని వివిధ కూడళ్లల్లో సోమవారం డోన్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ వాహనాలను తనిఖీచేసి రూ.82వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. అధిక లోడుతో వెలుతున్న ట్రాక్టర్లు, లారీలతోపాటు వాహనచోదకుల లైసెన్స్‌లు, వాహనాలకు సంబంధించిన దస్తావేజులను పరిశీలించి కేసులు నమోదుచేసి జరిమానాను విధించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

పోరాటాలకు సన్నద్ధమయ్యేందుకే జిల్లా మహాసభలు

బేతంచెర్ల, అక్టోబర్17, ప్రభాతవార్త: దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజలకు వ్యవసాయ రంగ కార్మికులకు, అసంఘటిత కార్మికులకు జరుగుతున్న అన్యాయాల పై పోరాటాలకు సన్నద్ధం చేసేందుకు జిల్లా మహాసభలను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక జీవీఆర్ అండ్ జీవీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నందు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య అధ్యక్షతన నవంబర్ 27, 28తేదిల్లో జరిగే నంద్యాల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల జయప్రదం కోసం ఆహ్వానం సంఘం ఏర్పాటు సమావేశానికి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు జరుపుకున్నట్లుగా మహాసభలను అట్టహాసంగా జరుపుకునేందుకుకాదని అమలుచేస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాటాలకు సన్నద్ధమయ్యేందుకే మహాసభలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరిలో మహాసభల పట్ల అవగాహన కల్పించి జయప్రదం చేసేలా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జశ్వంత్‌రెడ్డి, సీఐటీయు నాయకులు ఎల్లయ్య, వై.బి. వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వ్యక్తి పై దాడి కేసు నమోదు

బేతంచెర్ల, అక్టోబర్17, ప్రభాతవార్త: మండల పరిధిలోని బుగ్గానిపల్లె తాండాలో హనుమంతు నాయక్ అనే వ్యక్తి పై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడిచేశారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు. గ్రామంలోని స్థలం వివాదంలో హనుమంతునాయక్ పై లచ్చునాయక్ అతని భార్య రామిలిబాయి కుమారుడు వెంకటేష్ నాయక్‌లు దాడి చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కరీముల్లా మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లెరూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుపేటకు చెందిన షేక్ కరీముల్లా(25)రెండు రోజు క్రితం బైక్ ప్రమాదంలో గాయపడ్డాడు. ఆసుపత్రి లో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి కరీముల్లా భౌతికకాయానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి ఆర్థిక సహాయం అందజేసి వీరి కుటుంబానికి ఎల్లవేళలా అం డగా ఉంటానని బీసీ జనార్ధన్‌రెడ్డి వారి కుటుంబానికి భరోసానిచ్చారు. బీసీ వెంట కాట్రెడ్డి మల్లికార్జు నరెడ్డి. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కరీముల్లా భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

సోంతఖర్చుతో కంపచెట్ల తోలగింపు

ప్యాపిలి అక్టోబరు17(ప్రభాతవార్త): రైతులు వెళ్లడానికి ఇబ్బందికరంగా మారిన ముళ్లకంప చెట్లను సోమవారం వైకాపా నాయకులు బోరెడ్డి క్రిష్ణారెడ్డి సోంత ఖర్చులతో తోలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యాపిలి కుంట గడ్డరస్తాలో కంపచెట్ల అడ్డంగా పెరిగిపోయి ఎద్దుల బండ్ల వెళ్లడానికి కూడ ఇబ్బందికరంగా మారిందన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి కంపచెట్లను పోక్లేయిన్‌తో తొలగించినట్లు పేర్కొన్నారు. రైతులు ఇబ్బందులు పడకూడదని భావించి కంపచెట్లను తోలగించి రహదారిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. గతంలో మాదిరిగానే రైతులు రస్తాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండ వెళ్లవచ్చని తెలిపారు. స్వంత నిధులతో ముళ్ల కంపచెట్లను తోలగించి రహదారిని ఏర్పాటు చేసిన బోరెడ్డి కృష్ణారెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

కంపచెట్లను తోలగిస్తున్న బోరెడ్డి కృష్ణారెడ్డి

18న మండల స్థాయి క్రీడల ఎంపికలు

నందికొట్కూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త: ఈ నెల 18 నుండి 19 వరకు నందికొట్కూరు మండల స్థాయి ఎస్.జీ.ఎఫ్. క్రీడల ఎంపికలు నిర్వహిస్తున్నట్లుగా ఇన్‌చార్జి శ్రీనాథ్ తెలిపారు. నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని మేనేజ్మెంట్ ల పాఠశాలల అండర్-17 మరియు అండర్ -14 బాల, బాలికలకు ఈవెంట్‌లో అనగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, టెన్నిఆయిట్, బాల్ బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్‌లలో ఎంపికలు జిల్లా పరిషత్ న్నత పాఠశాల కొణిదెల నందు జరుగుతాయని ఆయన తెలిపారు. ఎంపికల కొరకు సోమవారం వ్యాయామోపాధ్యాయులతో సమీవేశం నిర్వహించి క్రీడామైదానంలో అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. ఈ క్రీడలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్నో భోజన వసతి ఏర్పాట్లు చేసినట్లుగా వారు తెలిపారు. ఉదయం 9 గంటలలోపు మేనేజ్మెంట్ వ్యాయామ ఉపాధ్యాయులు తమకు సంభంధించిన విద్యార్థులను ఎంపికకు తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు డోరతి, అరుణ, వీరన్న, సుంకన్న, లక్ష్మయ్య, రవూప్ పాల్గొన్నారు.

క్రీడా మైదానం సిద్ధం చేస్తున్న పి.ఇ.టి. ఉపాధ్యాయులు

సంతెకూడ్లూరులో దళితుల ఆలయ ప్రవేశం

ఆదోని రూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త ; ఆదోని మండలంలోని సంతెకూడ్లూరు గ్రామంలో సోమవారం దళితులు ఆలయ ప్రవేశం చేశారు. కులవివక్ష రూపాలను రూపుమాపాలంటూ దేవాలయ ప్రవేశాలు, బార్బర్ షాపులు, మంచినీటి బావి వద్ద సమానత్వం, కట్టల పైన కూర్చోబెట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాలాద్రి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవ సహాయం, ఆనంద్‌ఆబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గౌస్, దేశాయ్, అధ్యక్షులు రాధాక్రిష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, జిల్లా సహాయ కార్యదర్శివీరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, కేవీపీ

నగర ప్రజాప్రతినిధులను అభినందించిన ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రికి నందివిగ్రహాన్ని బహుకరిస్తున్న మేయర్

కర్నూలు మున్సిపాలిటి, అక్టోబర్ 17, ప్రభాతవార్తః స్వచ్ఛ సర్వేక్షన్‌లో రాష్ట్రంలో రెండవ ర్యాంకు చేరుకోవడంపై అభినందనలు తెలిపారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నాల్గవ విడత వైయస్ ఆర్ రైతుభరోసా పథకాన్ని ప్రారంభించేందుకు వచ్చిన ముఖ్య మంత్రిని ఓర్వకల్లు విమానాశ్రయంలో కలిసిన జిల్లా ప్రజాప్రతినిధులను అధికారులను అభినందించారు. ఈసందర్భంగా మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ కర్నూలు నగరం స్వచ్ఛ సర్వేక్షన్‌లో పాలకవర్గం రాకముందు జాతీయస్థాయిలో 197వ ర్యాంకును గత ఏడాది 70వ ర్యాంకుగా, ఈ ఏడాది 55వ ర్యాంకును, రాష్ట్రంలో 2వ ర్యాంకు సాధించిన తీరును ముఖ్యమంత్రికి మేయర్ వివరించారు. అనంతరం నందివిగ్రహాన్ని బహుకరించారు. ముఖ్యమంత్రి మేయర్‌తో పాటు ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హఫీజ్‌ఖాన్, జరదొడ్డి, సుధాకర్, ఎంపీ సంజీవ్‌కుమార్, కమిషనర్ ఏ భార్గవ్‌తేజలను ఉద్దేశించి "గుడ్ గుడ్ కంగ్రాట్స్ టూ ఎవ్రీవన్" అంటూ అభినందించారు.

దివ్యాంగురాలు చిరకాల కోరిక తీర్చిన ముఖ్యమంత్రి

దివ్యాంగురాలైన పావనికి హామి ఇస్తున్న ముఖ్యమంత్రి

నంద్యాల, అక్టోబర్ 17, ప్రభాతవార్తః నంద్యాల పట్టణానికి చెందిన 6వ వార్డు మూలమఠంలో నివాసం ఉంటున్న దివ్యాంగురాలు పావని అనే అమ్మాయి కోరికను ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తీర్చారు. గత కొద్దికాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న పావనిని ముఖ్యమంత్రిని చూడాలన్న తపనతో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ముఖ్యమంత్రిని కలిసే అవకాశం కల్పించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దివ్యాగురాలైన పావనిని చేతితో గడ్డాన్ని తరుముతూ నీ ఆరోగ్యానికి నేను అండగా ఉంటానని చెప్పారు. ఆ మాటతో అమ్మాయి పావని వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఒక సామాన్యమైన దివ్యాంగురాలిని కలిసి మానవత్వాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దివ్యాంగురాలైన పావని తల్లిదండ్రులు, వారి కుటుంబీకులు, నంద్యాల ప్రజలు ముఖ్యమంత్రి చేసిన పనికి అభినందించడం జరిగింది.

ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్.

కర్నూలు క్రైమ్, అక్టోబర్,17,ప్రభాతవార్త ః -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా స్వాగతించిన కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అక్టోబర్ 17వ తేదీన నంద్యాల జిల్లా పర్యటన నిమిత్తం వచ్చారు.ఆళగడ్డలో వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ నాలుగో ఏడాది రెండో విడత నగదు బదిలీ కార్యక్రమం సందర్భంగా కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతించారు. పలువురు మంత్రులు ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రిని స్వాగతించారు.

సీఎంకు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి

ఆవుకు,అక్టోబర్17,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ఆళ్లగడ్డ పట్టణానికి రైతుభరోసా కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్సీతోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ముడియాల జయచంద్రారెడ్డి,చల్లా విక్రాంత్‌రెడ్డిలు సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుటుంది

– రైతులకు అండగా ఈ ప్రభుత్వం – వ్యవసాయశాఖ మంత్రి

నంద్యాల, అక్టోబర్ 17, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు అండగా నిలబడేదానికి రైతుభరోసా కార్యక్రమాన్ని మేనిఫెస్టోలో ప్రకటించిన దానికంటే కూడ రూ.1000లు అదనంగా కలిపి సంవత్సరానికి రూ.13500లు రైతు భరోసా, పిఎం కిసాన్ పథకాన్ని అమలుచేస్తు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సభా ప్రాంగణంలో కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఒక్కరూపాయి కూడ చెల్లించాల్సిన అవసరం లేకుండా భీమా సొమ్ముతో పాటు పెట్టుబడిని కూడ ప్రభుత్వమే భరించి రైతాంగానికి అండగా నిలబడిందన్నారు. రైతు భరోసా కేంద్రాలను కొత్త కాన్సెప్టు రూపంలో పరిచయం చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. రైతులు ఎటువంటి పొరపాటు చేయకుండా ఈక్రాప్ బుకింగ్, ఈకెవైసి, రైతులకు ఇచ్చే ఎరువులు, విత్తనాలు, ఉత్పాదకాలు వంటి పరీక్షించడానికి ప్రభుత్వం ల్యాబ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఏపీలోనే 147 నియోజకవర్గ స్థాయిలో 13 జిల్లాల్లో రైతు పరీక్షాకేంద్ర ల్యాబ్‌లను ఏర్పాటు చేశామన్నారు. రైతులతో వ్యవసాయ సలహామండలిని ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. 2019-2022 వరకు రూ.5.48 వేల కోట్లు వ్యవసాయ రంగానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2023 సంవత్సరానికి ఒకలక్షా 69 కోట్ల రూపాయలు లక్ష్యంగా ఎంచుకోవడం జరిగిందన్నారు. వైయస్ఆర్ యంత్రపరికాల కింద ఇప్పటికి దాదాపుగా రూ.692 కోట్లు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం రైతుల పేరిట దోచుకుందని విమర్శించారు. భారతదేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడాలేనటువంటి కార్యక్రమాలు రైతులకు అమలుచేస్తున్నారని అస్ట్రేలియా ప్రతినిధులు కొనియాడినట్లు వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సభకు వివరించారు.

ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు : ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి

సజ్జలగుడ్డం(కోసిగి), అక్టోబరు 17, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు వచ్చి చేరుతున్నాయని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కోసిగి మండలలోని సజ్జలగుడ్డం సచివాలయం పరిధిలో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ జెకే.నరసమ్మలతో కలసి ఎంఎల్ఎ పర్యటించారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.. చిన్న చిన్న కారణాల వల్ల ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని వారి జాబితా సిద్ధం చేసి వారికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బంది, వాలంటరీలకు సూచించారు..అనంతరం గ్రామంలో ప్రతి ఇంటి గడప వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమాలు గురించి మరీ అడిగి తెలుసుకున్నారు..ముఖ్యంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ఒక్కొక్క లబ్దిదారునికి ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ది వివరాలు తెలియజేసి జగనన్నకు మీ ఆశీస్సులు అందజేయాలంటూ విజ్ఞప్తి చేసారు. సంబందిత అధికారులు, సచివాలయ సిబ్బందితో కలసి ఎంఎల్ఎ ప్రతి గడప వద్దకు వెళ్లి నమస్తే తల్లీ బాగున్నారా అంటూ పలకరిస్తూ వారు వివిధ పథకాల కింద పొందిన లబ్ది మొత్తం వివరాలు తెలియజేసారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు.. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు.. ముఖ్యంగా గ్రామ వాలంటరీలు, సచివాలయ సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామన్నారు.. అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి ప్రతి సచివాలయానికి అందచేస్తున్న నిధులతో పూర్తి చేసేందుకు

సంక్షేమ పథకాల జాబితాను అందిస్తున్న ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి...

అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.. ఈ సందర్భంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రెండు రోజుల్లో ప్రజలు తెలిపిన సమస్యలను ఆయా అధికారులతో రివ్యూ నిర్వహించి నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా చూడాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ రుద్రగౌడ్, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహాంతేష్‌స్వామి, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మురళీకృష్ణంరాజు దొర, మాణిక్యరాజు, ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, జగదీష్‌స్వామి, ఇంజనీర్లు యుగంధర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, షేక్షావలి, ఎపియం సత్యమ్మ, ఎపివో జయరామ్, వైకాపా నాయకులు నాడిగేని నాగరాజు, బసిరెడ్డి, గ్రామ నాయకులు ముక్రయ్య, వెంకటేశ్, జాంబవంతు, యువకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

ప్రశాంతంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలు

కరూ న్లు క్రైమ్,అక్టోబర్,17,క్రపభాతవార్త ః- అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికలు సోమవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రశాంతంగా జరిగినవి.అంధ్రప్రదేశ్ ఎన్నికల అధికారి మీనాక్షి నటరాజన్ సహాయ అధికారి స్పెన్సర్ లాల్ రిటర్నింగ్ అధికారి శివ రామన్ పోలింగ్ అధికారులు మరియు అభ్యర్థుల తరుపున ఏజెంట్లు దేశవ్యాప్తంగా ఎన్నికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కేంద్రంగా ఎన్నికలు జరిగినవి.ఎన్నికలను మాజీ కేంద్ర మంత్రి మల్లికిర్జున ఖర్గే శశిథరూర్ పోటీలో ఉన్నందున ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన ఈ ఎన్నికల్లో ఒక్కో అసెంబ్లీ నుండి ఇద్దరేసి చొప్పున రాష్ట్రంలోని 175అసెంబ్లీ స్థానాలకు 350 మంది డెలిగేట్లకుగాను 303 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఓటు హక్కును వినియోగించుకున్న నాయకులలో పీసీసీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ కెవిపి రామచంద్ర రావు మాజీ మంత్రులు ఎన్ రఘువీరా రెడ్డి మోహన్ పిసిసి ఉపాధ్యక్షులు మస్తాన్వలి మాజీ ఎమ్మెల్యేలు కమలమ్మ షాజహాన్ బాష కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు నంద్యాల అనంతపురం జిల్లా అధ్యక్షులు జె లక్ష్మీనరసింహ యాదవ్ ప్రతాప్ రెడ్డి మాజీ డిసిసి అధ్యక్షులు అహమ్మద్ అలీఖాన్ మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు వివిధ జిల్లాల డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గాల ఇన్చార్జీలు ఈ ఎన్నికలలో తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలి : ఎమ్మెల్యే శ్రీదేవి

–ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన పత్తికొండ ఎమ్మెల్యే

వెల్దుర్తి,అక్టోబర్17,ప్రభాతవార్త : పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి సిఎం జగనన్నను కోరారు.ఆళ్లగడ్డ పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో సోమవారం దిగిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)కి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పూలబోకె ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ స్థితిగతులపై సిఎంకు ఎమ్మెల్యే శ్రీదేవి వివరించారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రజలలో మమేకమవుతున్నావమ్మా శ్రీదేవమ్మా అంటూ అప్యాయంగా జగనన్న పలకరించారు.

పటిష్టమైన పోలీస్ బందోబస్తు - ముఖ్యమంత్రి పర్యటన -1550 మంది సిబ్బంది నియామకం

జిల్లా ఎస్పీ పోలీసులకు సూచనలు ఇస్తున్న దృశ్యం

నంద్యాల క్రైం, అక్టోబర్ 17, ప్రభాతవార్తః ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి రైతుభరోసా-పిఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆళ్లగడ్డకు రాకసందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో పోలీస్‌శాఖ పటిష్టమైన బందోస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి పర్యటన అసాంతం పోలీసుల దేగ కన్నుల్లో జరిగింది. అడుగడుగునా పోలీసుల పహారా కనిపించింది. విఐపిలను సహితం లోపలికి వెళ్లెందుకు అనేక తనిఖీలు చేశారు. తెల్లని ఖర్చీప్ సైతం, పెన్ను తీసుకెళ్లడానికి వీలులేదని అంక్షలు పెట్టడం పలువురు అభ్యంతరాలు తెలిపారు. నియమ నిబందనల మేరుకు పోలీసులు నడుచుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి పొరపాట్లు ఎలాంటి సంఘటనలు జరగకపోవడంతో పోలీసులు ఊపిరిపిల్చుకున్నారు. ముఖ్యమంత్రి సభకు రాకముందు సభాస్థలిలో ఒకడ్రోన్ కెమెరా సభాస్థలి యందు మూడు నాలుగు రౌండ్లు తిరిగింది. స్టేజిమీద ఉన్న నాయకులు డ్రోన్ కెమెరాను తొలగించాలనడంతో ఎస్పీ అదేశాల మేరకు తీసేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో పోలీసులు పలు అగచాట్లను ఎదుర్కొన్నారు. పర్యటనలో దాదాపు 1550 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఎఎస్పీ ఒకరు, డిఎస్పీలు 8మంది, సిఐలు 44 మంది, ఎస్ఐ 158 మందితో పాటు మిగిలిన ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోంగార్డులతో కలిపి దాదాపు 1550 మంది పాల్గొన్నారు. పర్యటన అసాంతం పోలీసుల ముఖాల్లో టెన్షన్ కనబడింది. ఒకనాటి ఆళ్లగడ్డ ప్రాంతం ఫ్యాక్షన్ గడ్డగా ఉండడం ఈనాడు శాంతిగడ్డగా మారినప్పటికి మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆళ్లగడ్డకు రావడంతో ప్రత్యేక బందోబస్తును చేపట్టారు. సిసి కెమెరాలను అడుగడుగునా ఏర్పాటు చేశారు. మప్టిలో కూడ పోలీస్ అధికారులను సభాస్థలి మధ్యలో ప్రజల మధ్యలో ఉంచడం విశేషం. మొత్తానికి సభ ప్రశాంతంగా ముగియడంతో ఊపిరిపీల్చుకున్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం.... జిల్లా ఎస్పీ

స్పందన కార్యక్రమానికి 74 ఫిర్యాదులు....

స్పందన కార్యక్రమానికి హాజరయిన జిల్లా ఎస్పీ

కర్నూలు క్రైమ్, అక్టోబర్, 17,ప్రభాతవార్త ః- స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం74 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఫేస్‌బుక్‌లో ట్రావెల్ గో ఐడి ఉంచి సౌదీ అరేబియాలో సూపర్‌వైజర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నా పాస్ పోర్టు డబ్బులు తీసుకుని సైబర్ నేరగాళ్ళు నన్ను మోసం చేశారని న్యాయం చేయాలని ఎమ్మిగనూరుకు చెందిన సాగర్ ఫిర్యాదు చేశారు.సైబర్ నేరగాళ్ళు మా భార్య బ్యాంకు ఖాతా నుండి అక్రమంగా డబ్బులు డ్రా చేశారని రికవరీ చేయించగలరని కర్నూలు చెందిన పెద్దారెడ్డి ఫిర్యాదు చేశారు. రైల్వే డిపార్టుమెంట్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకుని ఒక వ్యక్తి మోసం చేశాడని కర్నూలుకు చెందిన హరిసాయినాథ్ రెడ్డి ఫిర్యాదు చేశారు.ఆదోని గుంతకల్లులో ఉన్న అప్టస్ వ్యాల్యుహోమ్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు తక్కువ వడ్డీ కే హౌస్ రుణాలు ఇస్తున్నామని చెప్పి ఇచ్చిన తర్వాతఅధిక వడ్డీలు వసూలు చేస్తూ ఒత్తిడి గురి చేస్తున్నారని కట్టని వాళ్ళ ఇళ్ళ వద్దకు వచ్చి దుర్భాషలాడుతున్నారని ఇళ్ళను సీజ్ చేస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పత్తికోండ ఎద్దుల దోడ్డి గ్రామాలకు చెందిన రమేష్ నాయుడు రంగస్వామి వారితోపాటు 20మంది బాధితులు ఫిర్యాదు చేశారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల న్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

ఆళ్లగడ్డకు వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి

-రూ.95 కోట్ల నిధులు మంజూరు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల

నంద్యాల విద్య, అక్టోబర్ 17, ప్రభాతవార్తః రైతుభరోసా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆళ్లగడ్డలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కోరిక మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు వరాల జల్లు కురిపించారు. సుమారు 95 కోట్ల రూపాయల విలువగల పనులకు ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు సంతోషంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు సభాముఖంగా హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. పట్టణంలో 50 పడకల అసుపత్రికి ఇంకా మెరుగుకోసం 8 కోట్ల రూపాయలు కావాలని కోరగా మంజూరు చేశారు. మున్సిపాలిటి పరిధిలో కొన్ని గ్రామాలకు నిధులు సరిపోవడం లేదన్న మున్సిపాలిటిలో సిసి రోడ్లు, డ్రైనేజి, ఫుట్‌పాత్‌ల కోసం రూ.56 కోట్లు మంజూరు, డిగ్రీ కళాశాలకు మరో రెండు కోట్ల రూపాయకులు, శిరివెళ్ల నుంచి రుద్రవరం రోడ్డు హైలెవల్ బ్రిడ్జికోసం రూ.8 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణానికి మరో 220 కెవి సబ్‌స్టేషన్‌కూడ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రుద్రవరం నుంచి యర్రగుడిదిన్నెవరకు మరో రూ.8 కోట్లతో హైలెవల్ బిడ్జి కొరకు నిధులు మంజూరు, స్టేడియం నిర్మాణం మధ్యలోనే అగిపోయిందని పూర్తికోసం మరో రూ.2 కోట్లు కావాలని అడగగా వెంటనే మంజూరు చేశారు. మొత్తానికి ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి రాక ఒకవరంమని చెప్పాలి.

సీఎంని కలిసినఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె,అక్టోబర్17,ప్ర భాతవార్త: రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ఆళ్లగడ్డ పర్య టనలో భాగంగా బనగా నపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం బనగానపల్లె నియోజకవ ర్గంలోని పలు అభివృద్ధి పనుల గురించి ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంట వివరాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే కాటసాని సవివరంగా వివరించారు.తక్షణమే రైతులను ఆదుకుని నష్టపరిహారం అందేలా అధికారులను ఆదేశించాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మె ల్యే కాటసాని రామిరెడ్డి కోరారు.ఎమ్మెల్యే వెంట ఎంపిడివో శివరామయ్య,తదితరఅ ధికారులు,వైసీపీనాయకులు ఉన్నారు.

ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేత

కౌతాళం, అక్టోబర్17, ప్రభాతవార్త ; మండలంలోని ఉరుకుంద ఈరన్న స్వామి (లక్ష్మీనరసింహస్వామి) దేవస్థానం రాజగోపురం నిర్మాణానికి ఎమ్మిగనూరుకు చెందిన భక్తులు ఉప్పర్ సన్న హల్లయ్య రూ.1,00,116 విరాళాన్ని ఆదివారం అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు, స్వామివారి దర్శనం కల్పించి ఆశీర్వాలు, స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, బాడును అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామవారి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందించాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే అందించామన్నారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శివపుత్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

చదరంగంతో మేధాశక్తి పెంపు

చదరంగం పోటీలను ఏర్పాటు చేసిన అవోపా అధ్యక్షులు గోనూరు

కర్నూలు క్రైమ్, అక్టోబర్,17,ప్రభాతవార్త : విద్యార్థులు క్రమం తప్పకుండా చదరంగంలో సాధన చేస్తే మేధాశక్తి పెంపొందుతుందని అవోపా అధ్యక్షులు గోనూరు యుగంధర్ శెట్టి అన్నారు.సోమవారం ప్రకాష్ నగర్‌లోని అవోపా సేవ సదన్ నందు అవోపా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా అంతర్ పాఠశాలల చదరంగంపోటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుతూ పతకాలు సాధించాలన్నారు.అవోపా చీఫ్ కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలని లక్ష్యంతో గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించామని ఇందులో 200 మంది పైగా క్రీడాకారులు పోటీల్లో పాల్గొని సత్తా చాటడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శేషయ్య కోశాధికారి నాగరాజు మహిళా విభాగపు అధ్యక్షురాలు లక్ష్మి సుజాత సభ్యులు లక్ష్మీనారాయణ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడులో చోరీ...

- 40తులాల కడియాలు, 20తులాల పట్టిలు, రూ.40వేలు నగదు- వివరాలను సేకరిస్తున్న క్లూస్ టీం

వెలుగోడు,అక్టోబరు17,ప్రభాతవార్త : వెలుగోడు పట్టణంలోని సీపీనగర్‌లో సోమవారం దొ ంగతనం జరిగినట్లు ఇంటి యజమాని ఇక్బాల్ ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు. ఎస్ఐ, ఇక్బాల్ తెలిపిన మేరకు వివరాలు ఇక్బాల్ కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల క్రితం నంద్యాలకు వెళ్ళినట్లు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున తన ఇంటి పక్కన తమ్ముడు ఇంట్లో దీపాలు వెలుగుతున్నాయని చూడడంతో అసలు విషయం తెలిసిందన్నారు. తన బీరువాలలో 40తులాల కడియాలు, 20తులాల పట్టిలు, చిన్నపిల్ల ఉంగారాలు ఒక్కొక్కటికి 2గ్రాములవి 5ఉంగారాలు, రూ.40వేల నగదునుఇలా మొత్తం సుమారు రూ.90వేల వస్తువులు దొంగతనం జరిగినట్లు వారు తెలిపారు. ఇప్పటికే క్లూస్ టీం ఈ ఇంటికి చేరుకొని వేలిముద్రల సేకరణ చేపట్టింది.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్